

# యోగ్యతా పత్రాలు

సోమంచి రామం

"116 రూ. లు బహుమతి— మచిలీపట్నం— గుంటూరు ఆర్టీసి బస్సులో ప్రయాణం చేస్తూండగా నా ఎస్. ఎస్. సి. పుస్తకము, డిగ్రీ, యింకా యితరమైన కాగితాలు ఉన్న చేతిసంచి పోయింది. ఆ డిగ్రీ, ఆ కాగితాలు నా జీవితానికి చాల ముఖ్యమైనవి. అవి ఎవరికైన దొరికినచో యీ క్రింది యడ్రసుకు పట్టుకొచ్చి అందచేసిన ఖర్చులు కాకుండ పైన 116 రూ. లు బహుమతి కూడ యివ్వబడుతుంది.—"

"ఏరా! యిలా ప్రకటన వేద్దాం పత్రికలో! ఏమంటావ్?" అంటూ అడిగాడు సుబ్బారావు దిగాలుగా కూర్చున్న మిత్రుడు రామారావుని!

రామారావేం మాట్లాడలేదు. ఏం మాట్లాడ్డానికి అతనికి మనసేం బాగాలేదు! అసలా మనసు బాగా ఉండక పోవడం అన్నది యివాళేం కొత్త కాదు! కాలేజీలో చదువు పూర్తి చేసికొని ఫస్టు క్లాసులో డిగ్రీ తీసికొని— రొమ్ము విరుచుకుని విశాల ప్రపంచంలో—యింకా చెప్పాలంటే—ఉద్యోగాన్వేషణ ప్రపంచంలో—అడుగు పెట్టేటప్పటి వరకే అతని మనసు బాగా వుంది! అంతవరకు ఆ మనసుకు ఏ బాధా - ఏ బాధ్యతా లేకపోయాయి— ఏకష్టా చింతా అసలే లేక పోయాయి!

అంతవరకు ఊహా ప్రపంచంలో కలలు కన్న ఆ మనసు అప్పటి నుంచి వాస్తవ లోకంలోకి రాసాగింది. పత్రికలో ప్రకటన కనపడ్డం తడవు— అందులో అడిగిన అర్హతలన్నీ సరిగ్గా తనకే అతికినట్లు సరిపోవడం—అంతా అదృష్టం అనుకొంటూ ప్రతీ ఉద్యోగానికి అప్లికేషన్లు సకల లాంఛనాలతో పంపడం జరిగింది. ప్రతిసారీ

ఆర్జలు కాగితం తనకే వస్తుందని ఆశతో ఎదురు చూడ్డం — చివరకు ఆ ఆశ అడియాసలు కావడం జరుగుతోంది! ఇలా ఆశ, నిరాశలమధ్య రామారావు ఓమూడేళ్ళు గడిపేశాడు. ఆతడు పెట్టని దరఖాస్తులేదు. వెళని యింటర్వ్యూ అంటూ లేదు! కాని యెన్నిసార్లు యెంతెంత దూరం ప్రయాణం చేసినాతిరిగియధాస్థానంలోనేఉండిపోయాడు! అందుకే యిప్పుడు అతని మనసు బాగాలేదు! అంతేకాదు! దీనికితోడు యిప్పుడు యీ ఉద్యోగ ప్రయత్నాల కాధారభూతమైన అర్హతల ప్రామ శిక పత్రాలు — అదే సర్టిఫికేట్లు—పోయాయి — కాదు — కాదు పోగొట్టుకున్నాడు!— అందుకనే యిప్పుడు మరీ దిగులుగా ఉన్నాడు! అవును మరి దిగులు గాక మరేముంటుంది? ఇకపై దరఖాస్తు పెట్టడం ఎలాగ? ఈ ఆలోచనలో ఉన్న రామారావుకు సుబ్బారావు మాటలు వినపడలేదు!

"ఏరా ?- మాట్లాడవేరా ? ఎలాఉంది నా ప్లాను ?"—మళ్లీ అడిగాడు సుబ్బారావు!

"ఆ — ఏమన్నావు ?..." అంటూ తడబడ్డాడు రామారావు.

"అదేరా! నీ సర్టిఫికేట్ల గురించి పత్రికలో ప్రకటన యిదిగో యిల చూడు!" అంటూ తాను వ్రాసుకొచ్చిన ప్రకటన చూపించాడు!

సుబ్బారావు చేతికిచ్చిన కాగితాన్ని అందు కున్న రామారావు అందులో వ్రాసిన ప్రకట నను మరొక్కసారి చదువుకున్నాడు! మధ్యలో ఒకసారి సుబ్బారావుకేసి తలెత్తి చూశాడు ఏదో అనుమానం వచ్చినట్లు! ఆశతో నోరు తెరచుకొని ఏమిట్రా అంటూ అడగబోయాడు సుబ్బారావు. కాని ఇంతలో రామారావు నిర్లిప్తంగా, ఆ కాగితాన్ని పక్కకు పడేశాడు! చప్పగా కూలిపోవడం యీసారి సుబ్బారావు వంతయింది!

"ఏరా? ఏమంటావు? పత్రికలో వేయ ద్దంటావా? లేకపోతే నీ సర్టిఫికేట్లు పోయాయని పది మందికీ తెలిసే దెలాగ? దొరికిన వాళ్లు నీకు తెచ్చి యిచ్చేదెలాగ?"

"అది కాదురా!" అంటూ ఏమో చెప్ప బోయాడు రామారావు.

"ఏది కాదురా! మూడు రోజుల నుంచీ చూస్తున్నాను. సర్టిఫికేట్లు పోయినదగ్గ ర్నుంచి తిండీ తిప్పలు మానేసి యిలా పిచ్చిపట్టినవాడిలా తయారయావు! బాగానే ఉంది! ఇలా కాళ్ళు చేతులు ముడిచి పెట్టుకొని కళ్ళుమూసు క్కూర్చుంటే దొరుకుతాయా సర్టిఫికేట్లు? ఇలాంటివి పోయినప్పుడు ప్రతివాళ్ళు చేసే పనే యిది! పత్రికలో ప్రకటన వేస్తారు! దాంతో ఆ ప్రకటన చదివి ఆ దొరికిన వ్యక్తి—"

"అది సరేరా! నెత్తిమీద రూపాయ పెట్టి వేలం వేస్తే అర్థరూపాయ కన్నా చెల్లుబాటుకాని స్థితిలో ఉన్నానే— నేను 116 రూ॥లు- బహుమతి యెక్కడ యివ్వ గల్నా?" అంటూ అతి దీనంగ అడిగాడు రామారావు!

"అందుకని— అతి ముఖ్యమైన ఆ సర్టిఫికేట్లు పోగొట్టుకొంటావా? ఒరేయ్! డూప్లికేట్లు సంపాదించవచ్చునని అను కుంటున్నావేం? ఆ తతంగానికయే ఖర్చు యీ 116 రూ.లు కాదు గదా— యింకో 116 రూ.లు అయినా చాలదు! అంతేనా! పైగా అవి చేతికి రావాలంటే యెన్నేళ్ళు పట్టుందో మనం చెప్పలేం! అందుకనే ప్రతివాళ్ళూ యిలా పత్రికల్లో ప్రకటనలు వేసి- పోయిన వాటి కోసమే ప్రయత్నం చేస్తారు! లేకపోతే వాళ్ళంత తెలివితక్కువ వాళ్ళనుకున్నావా? అందుకని ముందు ప్రకటన వేయిద్దాం! సర్టిఫికేట్లు దొరకాలే గాని దొరికితే అప్పోసప్పో చేసి వాటిని దక్కించుకుందాం! ఏమంటావ్ ?"

"ఏం చెప్పడానికి తోచడంలేదురా! మా సంగతి నీకు తెలుసు కదా! ఇంట్లో తిండికి గడవడమే గగనమైపోతోంది. ఫస్టుక్లాసులో డిగ్రీ పుచ్చుకోగానే మా కష్టాలన్నీ గడిచి గట్టెక్కిపోయాయని మా అమ్మ, చెల్లి యెంతో సంబరపడి పోయారు. కాని అప్పటి నుంచే అసలు కష్టాలు ప్రారంభమయాయని తెలుసుకోవడానికి మూడేళ్ళు పట్టింది! అమ్మ అక్కడా అక్కడా పని చేసి సంపా దించుకొస్తున్న పదిపరకా యీ దరఖాస్తు లకు యింటర్వ్యూలకు సమర్పించు కుంటున్నారు! కాని యింతవరకూ ఏ ఉద్యోగమూ "

"అందుకని ఉద్యోగం దొరకటంలేదని — సర్టిఫికేట్లు వదిలేసుకుంటావుట్రా ?"

"సుబ్బారావ్! సర్టిఫికెట్లు ఉండక్లేదే! కాదనునురా! కాని యీ పరిస్థితిలో పోయిన ఆ సర్టిఫికెట్ల కోసం నేను ఒక్కపైసా కూడ ఖర్చుపెట్టే స్థితిలో లేనురా! పాపం! చెల్లాయికి ఓణీ కూడ కొనకుండా ఎందుకు లేరా! ఈ ప్రకటనకు ఈ బహుమతికి పనెక్కడ్నించి తేను ?"

"సరె! నీ యిష్టం నే చెప్పాల్సింది చెప్పాను! కనీసం ఆ సర్టిఫికెట్లున్నా లేకపోతె నీకు ఉద్యోగం యెలా వస్తుంది? యిక! ఆలోచించుకో! మళ్ళీ రేపు కలుస్తా!" అంటూ వెళి పోయాడు సుబ్బారావు.

ఆలోచనలో పడ్డాడు రామారావు

* * *

"ఇదిగో బాబాయ్! యీ మందు పచ్చి మిరప తోటకి— యిది వంగతోటకి— ఇదిగో యీ కరపత్రంలో యెప్పుడెప్పుడు ఎలా వాడాలో అన్నీ వివరంగా ఉన్నాయి. పట్నం పోయి అగ్రికల్చరల్ ఆఫీసులో తె ను



**WHEN NATURE FAILS**

**New** మరింతవిత్తు,పొడుగు కాగలరు
**Super** 2మంది 8అం. వరకు పూర్తి
**Height (For Super Heightness)**
మీ పొడుగు పెరగడలముకుంటే ప్రపంచ ప్రఖ్యాతి పొందిన మా హైటెక్స్ HYTEX టాబ్లెట్లు వాడండి. వయోపరిమితిలేదు. స్త్రీ పురుషులు కూడా పుచ్చుకోవచ్చు. HYTEX is a great name and meant for popular people. 1 Phail (20 T A B. S.) Rs 7.50 advance By M O 3 Phails(60 Tabs) Rs. 15/- money order by advance

**M/s. VICTORIA COMMERCIAL COY,**
**Beat No. 1, Ambala Cantt-133001 (N.I.)**
**Correspond in English** (AMW/9/78)




# యోగ్యతా పత్రాలు

కొచ్చాను...'' అంటూ తాను తెచ్చిన మందుల్ని, కాగితాల్ని, రామారావు తన దూరపు చుట్టం అయిన సత్యం బాబాయికి వేనిగట్టుమీద కూర్చుని చూపించాడు.

''అయన్నీ నాకేటి తెలుస్తాయిరా! నా కేమన్నా చదువొచ్చా పాడా? సదుకున్నోడివి నువ్వే యివరంగా చూసి సెప్తా వుంటే నేను ఆ పెకారం సేస్తాను. నా మాటిని నువ్వుకూడ ఓ సెయ్యేస్తానంటే నేగా యీ యెకరన్నర సేను కౌలుకి తీసికొన్నాను—నాతోపాటే నువ్వూ సెమటోడ్సి పన్జేస్తా వున్నావు— అందుకే మిరపతోట-వంగతోట యిరగబూస్తున్నాయి...'' అన్నాడు సత్యం!

ఉచితం! ఉచితం!!

## కలం – స్నేహం

సర్వేలనుండి, సెయినాపోల నుండి మిత్రుల స్త్రీ—పురుషుల పొంది సహకార మాలు, ఆనందము పొందవచ్చును. సభ్యత్వముతో సవిలు ఉచితముగా ఇవ్వ బడును. వివరములకు 50 పై. స్టాంపు పంపండి.

దేశసేవ కలం– స్నేహితులసంఘం,
మాగటపల్లి–533248, తూ.గో. జిల్లా.

''అవునే బాబాయ్! కాయకష్టాన్ని మించిన పని లేదని నువ్వు చెప్తుంటే యిన్నాళ్ళు వినకుండా చెడిపోయాను... యిప్పటికేనా నా అదృష్టం బాగుండి నీ ధర్మమా అని యీ రెండు మూడు నెలల్లోనే ఎంతో కొంత సంపాదించుకోగలుగుతున్నాను— ఏమిటో?— ఉద్యోగం చేయలేక పోతున్నానని— ఉద్యోగం లేదని ఊరికే దిగులు పడడమే తప్ప— ఉద్యోగంలో మాత్రం యింతకన్నా ఎక్కువ సంపాదించే వాడినా?'' అంటూ రామారావు మందులన్నీ సర్ది చేలో మొక్కలమీద చల్లేందుకు యేర్పాటు చేయసాగాడు!

''ఒరేయ్! అబ్బాయా! మర్చిపోయాన్రా! యిదిగో— నీకేదో ఉత్తరం వచ్చిందంట!— మీ సెల్లి యిక్కడకు అట్టుకొచ్చిందిరా యింత కితమే!—'' అంట్లూ ఓ కవరు అందించాడు సత్యం!

పొరపాటున ఏ యింటర్వ్యూలోనైనా సెలక్టయితే యిన్నాళ్టికి అప్పాయింట్‌మెంట్ ఆర్డరు వచ్చిందేమోనన్న భ్రమ కలిగింది ఒక్కసారి రామారావుకి! కాస తీరా చూస్తే అది ఇన్‌లాండ్ కవరు. ఎడ్రసు తెలుగులోనే ఉంది. ఆత్రంగా చించి చూశాడు ఎవరు రాశారా అని.

''యాడినించిరా బాబు?'' అన్నాడు సత్యం!

''చూస్తున్నాను బాబాయ్!... ఆ!... ఎవరో నిరంజన్ట—''

''నీకు యెరిక లేదా?''

''అదే చూస్తున్నా! ఈ పేరుగలవా ళ్లెవ్వరూ నాకు తెలియదు మరి—''

''ఏం రాశాడేం?''

''చదువుతున్నాను— విను'' అంట్లూ ఉత్తరం చదవసాగాడు.

''రామారావుగార్కి,

ఈ ఉత్తరం చూసి మీరెంత గాభరా పడతారో నాకు తెలుసు! అసలు నేనీ ఉత్తరం రాయక్కర్లేకుండానే మీరే తగిన యేర్పాట్లు చేస్తారని ఆశించాను. ఇక అసలు విషయానికి — వస్తాను. సుమారు మూడు నెలల క్రితం మీరు బందరు— గుంటూరు ఆర్టీసీ బస్సులో మరిచిపోయిన మీ తాలూకు సర్టిఫికెట్లు నా చేతికి లభించాయి. అవి పోయినట్లు కనుగొనగానే మీరు పత్రికా ప్రకటన చేస్తారని, కనీసం

**సరళ గృహ వైద్యము**

రచన: ఆర్. సుబ్బారావు, M. B. B. S.

ఇందు 194 వ్యాధులకు ఇంటియందు ఆకుకూరలు, కాయగూరలు, దుంపకూరలు, పుష్పాలు, పండ్లు, సుగంధ ద్రవ్యాలు, ద్రవ పదార్థములనుండి ఇంటిలోనే తయారు చేసుకొని వైద్యము చేసుకొను పద్ధతులు ఇందు వివరించబడినవి. తెలుగులో ప్రతి ఒక్కరికి తెలిసే విధముగా వ్రాయబడినది. ప్రతి ఇంట వుండదగ్గ పుస్తకం.

రు. 12 లు మనియార్డరు ద్వారా పంపినయెడల
రికార్డు డెలివరీలో పంపబడును.

**పంచాయితీ ఎయిడ్స్,**

10-7-40, పోర్టుగేట్, రాజమండ్రి-533101.

## 1 9 1978 శుక్రవారం మొదలు
## 7 9 1978 గురువారం వరకు

# వారఫలం

మహేష్

**మేషం:** సాహసిక వ్యవహారాలు బాగుంటాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. సాటివారితో వాద ప్రతివాదాలు తగవు. వారం ఆఖరిలో ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. స్త్రీలకు — ఆరోగ్యం బాగుంటుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

**వృషభం:** మీ కార్యక్రమాలు అడావుడిగా ఉంటాయి. సాటివారిలో గౌరవం లభిస్తుంది. స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. వృత్తిలో ఆదాయం పెరుగుతుంది. ఇతరుల నిమిత్తం మీరు శ్రమ పొందవలసి వస్తుంది. స్త్రీలకు — దైవకార్యాలు నెరవేరతాయి. సాహిత్యకళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

**మిధునం:** వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి, మిత్రులకు సహాయం చేస్తారు. సజ్జన సాంగత్యం లభిస్తుంది. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. ముస్ముందు లాభింపగల వ్యవహారాల్లో అభివృద్ధిని సాధిస్తారు. స్త్రీలకు — ఆరోగ్యం బాగుంటుంది. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

**కర్కాటకం:** — మీ శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. రావలసిన డబ్బు అందుతుంది. మీ ఆలోచనలు ఫలిస్తాయి. వృత్తిలో సాటివారిపోటీ తగ్గుతుంది. మీ మంచితనమే మీకు యిబ్బందిని కలిగిస్తుంది. స్త్రీలకు — కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. బంధుమిత్రులను కల్సుకొంటారు.

**సింహం:** — మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. వృత్తిలో ఆదాయం పెరుగుతుంది. ప్రయోజనంగల పరిచయాలు యేర్పడతాయి. అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. స్త్రీలకు — ఆరోగ్యం బాగుంటుంది. సంతోషకరమైన వార్తలను వింటారు.

**కన్య:** — మిత్రులాకు వస్తువులు పోవచ్చును. శ్రమ కలుగుతుంది. వృత్తిలో చికాకులు యేర్పడతాయి. వారంమధ్యలో మీ కార్యక్రమాలు బాగుంటాయి. వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది. సాటివారిలో గౌరవం లభిస్తుంది. స్త్రీలకు — కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. అధిక వ్యయం జరుగుతుంది.

**తుల:** — వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. రావలసిన డబ్బు అందుతుంది. మిత్రుల సహాయం లభిస్తుంది. వారంమధ్యలో ప్రయాణం గురికాగలదు. వ్యతిరేకమైన వార్తలను వింటారు, వారం ఆఖరులో తిరిగి అనుకూలమైన మార్పులు వస్తాయి. స్త్రీలకు — ఆరోగ్యం బాగుండదు. విలాసవస్తువులు కొంటారు.

**వృశ్చికం:** — వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. సాహసిక వ్యవహారాలు బాగుంటాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. వారం ఆఖరులో ఫలితంలేని శ్రమ కలుగుతుంది. స్త్రీలకు — దైవకార్యాలు నెరవేరతాయి. ప్రయాణాలు వాయిదా పడతాయి.

**ధనుస్సు:** — వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. రావలసిన డబ్బు అందుతుంది. అనుకూలమైన వార్తలనువింటారు. ప్రయోజనంగల పరిచయాలు యేర్పడతాయి. మీరు యిదివరకు చేసిన ప్రయత్నాలు ఫలిస్తాయి. స్త్రీలకు — ఆరోగ్యం బాగుంటుంది. శుభకార్యాలవిషయంలో అభివృద్ధిని సాధిస్తారు.

**మకరం:** — చేతికిరావలసిన అవకాశాలు జారిపోవచ్చును. ఆందోళన కలుగుతుంది. వృత్తిలో చికాకులు యేర్పడతాయి. వారంమధ్యలో ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. స్త్రీలకు — కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. సాటివారిలో గౌరవం లభిస్తుంది.

**కుంభం:** — మీ ఆలోచనలు ఫలిస్తాయి. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. వారంమధ్యలో ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది అనవసరమైన వ్యయం చేస్తారు. వారం ఆఖరులో మీ కార్యక్రమాలు బాగుంటాయి. స్త్రీలకు — ఆరోగ్యంబాగుండదు. వినోదకాలక్షేపాల్లో పాల్గొంటారు.

**మీనం:** — మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. సాటివారితో వాద ప్రతివాదాలు తగవు. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు ప్రయాణాలొనసలుచేస్తారు. వారం ఆఖరులో మీ ప్రయత్నాలకు ఆటంకాలురాగలవు. స్త్రీలకు — కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. దైవ కార్యాలు నెరవేరతాయి.

---

నూటపదహార్లైనా బహుమతి ప్రకటిస్తారని యెంతగానో ఎదురు చూశాను. ఏందుచేతో మీరు అలా చేయలేదు — ఆ సర్టిఫికేట్లు మీ జీవితానికి ఎంత అమూల్యమైనవో నేను వేరుగా చెప్పనక్కర్లేదు! కావున యిప్పటికైనా మించిపోయింది లేదు. ఈ జాబు అందుకున్న రెండు రోజుల్లోగా దిగ్రకింది చిరునామాకు మీరు స్వయముగా వచ్చి నూట పదహారు రూపాయలు చెల్లించి వాటిని విడుదల చేయించుకొన గలరు. ఆలస్యమైనకొద్దీ అపరాధ రుసుము కూడా చెల్లించవలసి వస్తుంది ఇకజాప్యముచేయరని తలుస్తూ సెలవు తీసికొంటాను.

ఇట్లు
మీ శ్రేయోభిలాషి,
నిరంజన్.

ఉత్తరం చదవడం పూర్తిచేసి బాబాయ్ కేసి చూస్తూ "అదీ సంగతి బాబాయ్! — అర్థమయిందా?..." అంటూ ఆ ఉత్తరం మడిచి జేబులో పెట్టుకున్నాడు.

"పోన్లే నాయనా! పోయిన సర్టిఫికేట్లు దొరకుతున్నాయి. పోయి యెంటనేతెచ్చుకో!" అన్నాడు సత్యం బాబాయి.

రామారావు నిర్లిప్తతగా ఒక్క నవ్వు నవ్వాడు.

"అదొక్కటా అబ్బాయీ! అట్టా నవ్వి పారేస్తున్నావ్! ఆరెవరో అంత యిదిగా రాస్తూ ఉంటే."

"అందుక్కాదు బాబాయ్! నా ఫ్రెండు సుబ్బారావు సరిగ్గా యిలాగే నూటపదహార్లు బహుమతిపత్రికల్లో ప్రకటన వేయమన్నాడు! ఆ డబ్బు యివ్వలేకనే గా ప్రకటన వేయలేదు."

"అప్పటి సంగతి యేరు పరిస్థితి యేరు! ఇప్పుడు నీ చేతిలో పైసలుంటున్నాయిగా! పోయి తెచ్చుకో! ఏంటి? యింటున్నావా?" అంటూ రెట్టించాడు.

"సర్లే! ఆలోచిస్తా!" అంటూ పనిలోకి వెళ్ళిపోయాడు రామారావు.

* * *

ఆ రాత్రి భోజనం చేస్తుండగా తల్లితో చెప్పాడు రామారావు సర్టిఫికేట్ల గురించి.

"పోన్లే నాయనా! యిప్పటికేనా దొరికాయి! యింకేం ఆలోచించక వెంటనే ఆ డబ్బు యిచ్చేసి తెచ్చుకో! రేపు ఏ ఉద్యోగమన్నా -"

# యోగ్యతా పత్రాలు

"ఏమ్మా! యిప్పుడు చేస్తున్నది ఉద్యోగం కాదా ?"

"ఇది ఉద్యోగ మెట్లా అవుతుందిరా ? ఏదో యింతచెక్క కౌలుకి తీసికొని కూరలు పండించడం ఉద్యోగ మవుతుందా ?"

"అంతేలే! అమ్మా! అంతేలే" అంటూ భోజనం ముగించాడు.

ఏమాలోచించుకున్నాడో యేమో అర్ధ్రాత్రి దీపం ముందు కూర్చుని కాగితం కలం తీసి రాయడం ప్రారంభించాడు రామారావు!

శ్రీ నిరంజన్ గార్కి,

నమస్కారములు. అధికమైన శ్రమ తీసికొని అత్యంత ప్రేమతో మీరు వ్రాసిన లేఖ అందినది. మీరు వ్రాసినట్లుగా లేఖ చూడగానే గాభరా పడలేదు. కారణం వివరంగా వివరిస్తాను.

నా సర్టిఫికెట్లు పోయినప్పుడు నేనెంతగానో బాధపడిన విషయము అసత్యంకాదు. ఎందు చేతనంటే చదివిన చదువుకు ప్రామాణిక పత్రం అదేకదామరి! అది చూపించనిదే నేను డిగ్రీ పొందానన్నా యెవరూ నమ్మరు! మనిషిలోని శక్తి కాదు ఈనాడు మనకు కావల్సింది. ఆ శక్తి కొలిచామనుకుంటూ యిస్తున్న కొలబద్దలనే యీ డిగ్రీలు!— అవిలేకపోతే ఉద్యోగాలురావు! అఫ్‌కోర్స్! అవిఉన్నా ఉద్యోగాలు రాకపోవచ్చుననుకోండి! నాలాంటివాడి విషయంలో —కాని యీనాడు ఉద్యోగాలు రావాలంటే డిగ్రీలు ప్రధానమై పోయాయి. అందుకే ఆ డిగ్రీ ఆ సర్టిఫికేట్లు నాజీవితానికి అత్యంత ముఖ్యమైనవన్న విషయం—మీరు వ్రాసినట్టుగానే—తలచుకొని అవి పోయినపుడు యెంతగానో బాధపడ్డాను. మిత్రులు యెంతో బలవంతం చేశారు— పేపర్లో ప్రకటన వేయమని— చూడండి— ప్రకటన వేయాలంటే పైసలు కావాలి! అప్పైన దొరికినవారు తిరిగి తీసికొచ్చియిస్తే వారికి బహుమతి యివ్వాలి! అఫ్‌కోర్స్— యిప్పుడు— అదే బహుమతిని మీరుడిమాండు చేస్తున్నారనుకోండి— అంతే తేడా! అయితే ఏపూటకాపూట తిండికి గడవడమే గగనమై పోతున్నప్పుడు మాయింట్లో— మాఅమ్మా—చెల్లి, తమ్ముడు— వీళ్ళని పస్తులు పడుకోబెట్టి అప్పైకంతో ప్రకటన వేయించటం సబబే నంటారా? వాళ్ళనోళ్ళుకొట్టివాళ్ళని ఆకలితో మలమల మాడమని— ఆ సర్టిఫికేట్లుకోసం అంతంత బహుమతి యివ్వడం న్యాయమంటారా? అందుకే ఆ ప్రయత్నం విరమించుకొన్నాను. పైగా యింకొక్క ముఖ్యమైన రహస్యం. నాకు అప్పుడే— అంటే ఆ సర్టిఫికేట్లు పోయాకనే— అర్థమయింది! ఏమిటదంటారా? చెప్తాను! చెప్పాలనే ఈ జాబు వ్రాస్తున్నాను! మీ ఉత్తరం బట్టి చూస్తే మీరూ నాలాగే చదువుకొని ఏ ఉద్యోగమూ రాక— ఏదో అనుకోకుండా దొరికిన నా సర్టిఫికేట్లను— అవకాశంగా తీసికొని ఎంతో కొంత సొమ్ము సంపాదించు కోవాలనుకుంటున్నట్లు — నాకు అర్థమవుతోంది! అందుకే ఆ రహస్యాన్ని— నేను

### కలవని తీరాలు

అల్లంత దూరాన
అందాల తీరాన
కేలుచాచి ఆకసం ఒంగింది
కౌగిలిలో అవని ఒరిగింది
ఆ కలయిక చూసి నే ననుకున్నా
అది జన్మజన్మల బంధమేమోనని
విడదీయరాని సంబంధమేమోనని
దవ్వులనుండి ఆ అనుబంధాన్నిచూసి
దగ్గరకెళ్ళి అభినందించాలనుకున్నా
నడిచాను దగ్గరగా ...
ఇంకా...ఇంకా...దగ్గరగా...
కానీ, ఏదీ ఆ కౌగిలి ?
ఎక్కడ ఆ కలయిక ? !
అప్పుడు తెలుసుకున్నానేను
నింగి నేలా ఎంతో దూరమని !
అవెప్పటికీ ఒకటి కాలేవని ! !

—ఎస్. లత

గ్రహించిన రహస్యాన్ని మీకు కూడా తెలియజేస్తాను! చదివి అర్థం చేసికొని ఆచరణలో పెట్టే బాగుపడతారేమో ! రహస్యమంటే ఏమిటో అని కళ్ళు, మరింత పెద్దవి చేసికొని మరీ చదువుతున్నట్టున్నారు ఏమీ లేదు! ఆడిగ్రీ—ఆసర్టిఫికేట్లునాదగ్గరున్నంత కాలం కళ్ళకు గవర్నమెంటు ఉద్యోగాలు— కంపెనీల్లో ఖాళీలు — బ్యాంకుల్లో క్లర్కు పోస్టులు— యివే తప్ప యింకేం కనబడేవి కావు! డిగ్రీ సంపాదించినది ఉద్యోగం కోసమే అనుకొంటూ —మూడేళ్ళు అదే భ్రమతోకాలయాపన చేస్తూ యెంతసొమ్మో వృధా చేశాను! ఏం చేసినా నాల్గు రాళ్ళ సంపాదించడానికేగా! ఆ నాల్గురాళ్ళు పొట్ట పోషించుకోవడానికేగా! అందుకని పొట్ట పోషించుకోవడానికి ఉద్యోగమే ఉండాలి అనే దురభిప్రాయం— ఆ సర్టిఫికేట్లు పోయాక నాలోనుంచి తొలగిపోయింది. కారణం ఏం లేదు! సర్టిఫికేట్లు పోయాయి కాబట్టి యిక ఉద్యోగపు ఆశలేదు. అందుకని వేరే మార్గం ఆలోచించాలి! అదే చేశాను! మా సర్వం బాబాయి తోడుగా ఉంటానంటే ఎకరన్నర చేను కౌలుకు తీసికొని — కూరగాయలు పండిస్తున్నాను- నేను చదివిన చదువును ఉపయోగిస్తూ పంటనుజాగ్రత్తగా కాపాడుకుంటూ కాయ కష్టం చేస్తున్నాను.

ఈ రెండు మూడు నెలల్లోనూ ఖర్చులు పోను నెలకు నాలుగువందలదాకా మిగిలాయి. అర్థమయిందా! బాబూ! ఆ సర్టిఫికేట్లు దగ్గరున్నంతకాలం యింకే పనన్నా చేద్దామంటే అదేదో న్యూనతగాను, గౌరవ హీనంగాను ఫీలయేవాణ్ని! ఇంత చదువు చదివి డిగ్రీ తీసికొన్నవాణ్ని దర్జాగా కుర్చీలో కూర్చుని ఉద్యోగం చేయాలి కాని యిలా కాయకష్టం చేయడం గౌరవనష్టం అనే భ్రమలో ఉండేవాణ్ని అందుకని చివరగా నేను చెప్పదలచిందేమంటే ఆ సర్టిఫికేట్లు నా జీవితానికి విలువైనవే కాని వాటి విలువతో నిమిత్తం లేకుండానే నా జీవన గమనం సాగిపోతుంటే యిక వాటితో నాకేంపని ? అయినా చదువుకునేది డిగ్రీలు పుచ్చుకునేది కేవలం ఉద్యోగాల కోసమేనన్న భావన నాలో యిప్పుడు పూర్తిగా పోయింది. ఇలాగే యీనాడు ప్రతివారిలోనూ ఆ భావన పోతే మంచిదని నేను భావిస్తున్నాను.

కాబట్టి నా సర్టిఫికేట్ల కోసం నేను రాదల్చుకోలేదు. మీరు తీసికొచ్చి యిస్తే— అదే మూడు నెలల క్రితం జరిగిఉంటే కనీసం ఖర్చులన్నా అప్పుచేసి యిచ్చేవాణ్ని. యిప్పుడవి కూడ యివ్వదల్చుకోలేదు. మిమ్మల్ని నిరాశ పర్చినందుకు మన్నించండి.

సెలవు

రామారావు.

ఇంత సుదీర్ఘమైన లేఖ వ్రాసి ఆ మర్నాడు నిరంజన్ యిచ్చిన ఎడ్రసుకు పోస్టుచేసి రొమ్ము విరుచు కున్నట్టుగా విజయ గర్వంతో చేలోకి అడుగు పెట్టాడు రామారావు. అతడు యిప్పుడు స్వేచ్ఛాజీవి.